తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
05 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## సర్పంచ్‌ల బరిలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయం

○కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు వేగం
○గ్రామాల్లో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్లు పూర్తిచేశాం
○ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 4 (జనంసాక్షి):** మండలంలోని సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, పార్టీ బలం గ్రామ స్థాయిలో మరింత పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి%-%సంక్షేమాల దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఇచ్చినట్లుగా పాలిష్టర్ చీరలు కాకుండా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలు అందిస్తోందని తెలిపారు. అలాగే పేదలకు ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డు లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదల కోసం అనేక పథకాలు నిబద్ధత తో అమలవుతున్నాయని చెప్పారు. జూలూరు బ్రిడ్జ్‌ను రీ-సాంక్షన్ చేయించామని, త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దేశముఖి-పిల్లయిపల్లి రోడ్డు కాంగ్రెస్ పాలనలో పూర్తయిందని, రేవణపల్లి-గౌస్కొండ రోడ్డు కూడా సాంక్షన్ అయ్యిందని తెలిపారు. పిల్లయిపల్లి ధర్మారెడ్డి కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదలకు పండుగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహా రెడ్డి, నాయకులు గోరంటీ శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

### నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ పటిష్ట భద్రత

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 4 (జనంసాక్షి):** మూడో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్ముంతల్ పహాడ్ తండాలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ ప్రక్రియ, భద్రత గురించి అక్కడ అధికారులతో అడిగి తెలుసుకొని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ఎస్పి వెంట డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బిసిఐ రాము, కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన

**కారేపల్లి, డిసెంబర్ 04 (జనంసాక్షి) :** సింగరేణి మండలంలో నామినేషన్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ గురువారం పరిశీలించారు. సింగరేణి మండలంలో మూడోవిడుత ఎన్నికల కు సంబంధించి ఏర్పాట్లపై స్థానిక అధికారులతో సమీక్షించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని ఆమె పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేలా చూడాలని దానికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లె రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

డి.ఎస్.పి. ప్రసన్న కుమార్

2



## మాజీ గవర్నర్ కొంజేటి రోశయ్య కు ఘన నివాళులు

**హుజూర్ నగర్, డిసెంబర్ 4 (జనంసాక్షి):** ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ & వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొంజేటి రోశయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆ మహ నీయునికి పట్టణంలోని వాసవి సత్రంలో గురువారం  ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరెవల్లి వెంకటేశ్వర్లు (కొండలు), కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, అధ్యక్షురాలు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, జెడ్ సి ఉప్పల రామ నరేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓరుగంటి నరసింహారావు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, కాలంగి నరసింహారావు, మా శెట్టి చిరంజీవి, మా శెట్టి గణేషు, కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బతండా సమగ్రాభివృద్ధికి కృషి

### ధరావత్ ప్రియాంక మంగు నాయక్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గ్రామ ప్రజల సహకారంతో దుబ్బతండా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని సూర్యాపేట మండలంలోని దుబ్బతండా గ్రామపంచాయతీ ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికైన ధరావత్ ప్రియాంక మంగు నాయక్ అన్నారు.నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన దుబ్బ తండాకు మొదటి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు.తన ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలు,నాయకులు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.పాఠశాల అభివృద్ధి, దేవాలయ నిర్మాణం, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్ల ఏర్పాటు వంటి సౌకర్యాలను కల్పిస్తామన్నారు.అందరి సహకారంతో గ్రామఅభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## కొయ్యలగూడెం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతా

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్



**చౌటుప్పల్, డిసెంబర్ 4 (జనంసాక్షి)** గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని, తనను గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కొయ్యలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ అన్నారు. కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురువారం ఆమె మాట్లాడుతూ... గ్రామంలో ఏడు సంవత్సరముల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడం తో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటిని తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో దళిత, బీసీ, వెనుకబడిన తరగతులకు చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, వారి పేదరికం నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మంజూరు చేయించి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. చదువుకుని నిరుద్యోగులుగా మిగిలిన వారికి స్థానిక పరిశ్రమలలో ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని, అర్హులైన వారందరికీ సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. రైతులను కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా ప్రోత్సహించి, వారి అభ్యున్నతి కోసం పాటుపడతానని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి, మినీ ట్యాంకులు నిర్మిస్తామని తెలిపారు. అవసరమైనచోట మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# కారేపల్లి ఘనంగా ఇరుముడి వేడుక

## అన్నదానం ప్రారంభించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**కారేపల్లి,డిసెంబర్04(జనంసాక్షి) :** కారేపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్ అయ్యప్ప పీఠం అయ్యప్పమాలధారుల ఇరుముడి కార్య క్రమం లో గురువారం ఘనంగా నిర్వహించారు. 35 మంది మాలధారులు ఇరుముడి కట్టుకోని అయ్యప్ప దర్శనానికి బయులుదేరారు. ఈసంధ ర్భంగా అయ్యప్ప పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పగడాల నాగేశ్వరరావు, తేళ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరపతిరావు, మేదరి వీరప్రతాఫ్‌లు ప్రారంభించారు. మంచి నడవడిక, క్రమశిక్షణకు అయ్యప్పమాల ఘదారణతో అలవర్చుకోవచ్చాని వారు తెలిపారు. ఈసందర్బంగా నిత్య అన్నదానా నికి సహకరించిన ఓరుగంటి రంగనాథ్, మేదరి వీరప్రతాప్(టోనీ) లను సన్మానించారు. ఈకార్య క్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, సంగు సాయి, కేతిమళ్ల శ్రీను, పాలిక శ్రీను, కట్ట రమేష్, దంతాల వెంకట్, పాలిక రమేష్, జిట్టబోయిన శ్రీను, ముక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి : అన్నెపర్తి యాదగిరి



**చండూరు మండలం డిసెంబర్ 4 (జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి, ఓట్లు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో భారతదేశాన్ని మకుటంగా నిలబెడుతున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ నాయకత్వంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి మార్గంలో పయనిస్తున్నాయని, కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వ నిధులతోనే గ్రామాలలో ప్రతి పథకం అమలౌతుందని ఆయన అన్నారు. ఉచిత బియ్యం, వీధి లైట్లు, సి సి రోడ్ల నిర్మాణం, మరుగుదొడ్లు, ఉపాధి హామీ పనులు, హరితహారం, వైకుంఠ దామాలు, ఇలా సర్పంచ్ లచేత జరిగే ప్రతీ పనికి నిధులు బి.జె.పి ప్రభుత్వమే ఇస్తుందని, అంచేత బి.జె.పి బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. గ్యారంటీల పేరుతో మోసం చేసి, మాయమాటలు చెప్పిన నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికై పాటు పడుతున్న యువకులు బిజెపి మద్దతుతో వార్డు సభ్యులుగా, సర్పంచ్ లు గా పోటీచేస్తున్నారని అత్యధిక మెజారిటీతో వారిని గెలిపించుకొని గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని వేడుకున్నారు.



# విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించాలి

## మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

**హుజూర్ నగర్, డిసెంబర్ 4 (జనంసాక్షి):** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు గత సంవత్సరం పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ వారు ఇచ్చిన పారితోషక చెక్కులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు దాడి నర్సిరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్, మండల నోడల అధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల్లి ఫౌండేషన్ వారు ఇచ్చిన ఈ పారితోషక చెక్కులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ చెక్కులను ఇచ్చినటువంటి నెల్లి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజెస్ వారు నిర్వహించిన మండల స్థాయి విజేతలకు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి సైదులు పాల్గొన్నారు.



# జీవిత బీమాతో భద్రత ఆర్థిక ప్రయోజనాలు

## హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి వివిధ రకాల ప్రొడక్టులు

**సూర్యాపేట(జనంసాక్షి):** హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు అందిస్తున్న వివిధ రకాల లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ బిజినెస్ హెడ్ రమేష్ లంక, వరంగల్ రీజియన్ హెడ్ రాంబాబు అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఏర్పాటు చేసిన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించి మాట్లాడారు.భవిష్యత్తులో ఎదురయ్యే వివిధ రకాల ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు లైఫ్ ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందన్నారు.జీవిత బీమా చేయడం ద్వారా భద్రతతో పాటు పలు రకాల ఆర్థిక ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు.హెచ్‌డీఎఫ్‌సీ ఇన్సూరెన్స్ కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సూరెన్స్, పొదుపు పథకాలు, యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు, చిల్డ్రన్స్ ప్లాన్‌లు, రిటైర్‌మెంట్ ప్లాన్స్ వంటి వివిధ రకాల జీవిత బీమా ఉత్పత్తులను అందిస్తుందన్నారు.ఈ ప్రొడక్ట్స్ తో బీమా, ఆర్థిక రక్షణ,పొదుపు, టాక్స్ బెనిఫిట్స్ వంటి ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు.కస్టమర్లకు, అడ్వైజర్లకు ఈ నూతన బ్రాంచ్ ద్వారా మరింత సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు అప్పం శ్రీనివాసరావు, ముప్పారపు నాగేశ్వరరావు, ఏరియా హెడ్ జయప్రకాష్, సీనియర్ బ్రాంచ్ హెడ్ కొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ యు రాష్ట్ర మహాసభలు వాయిదా




**సూర్యాపేట (జనంసాక్షి):** ఈ నెల 10,11,12వ తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించ వలసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను ఎన్నికల దృష్ట్యా జనవరి 5,6,7వ తేదీలకు వాయిదా వేసినట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర మహాసభలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని విద్యార్థులు, ప్రగతిశీల వాదులు, విద్యాభిమానులు గమనించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు నాయకులు ప్రవీణ్, మహేష్ ,వినయ్, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి టీపీయూఎస్ జిల్లా

# కార్యవర్గం ఎన్నిక





**భువనగిరి, డిసెంబర్ 4 (జనంసాక్షి)** నూతన కార్యవర్గం అంకిత భావంతో పనిచేసి సంఘ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ తెల్కలపల్లి పెంటయ్య అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లాసమావేశం భువనగిరి లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా రేపాక ఉమ, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు యాదగిరి లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి గా కంబాలపల్లి కృష్ణయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గవ్వ జ్యోతి , సి వి శ్రీనివాస్ ,కొత్తకొండ శ్రీధర్ మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం నకు శుభాకాంక్షలు తెలిపారు .

# గ్రామాలలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

## డి.ఎస్.పి. ప్రసన్న కుమార్..



**నూతనకల్.. డిసెంబర్ 04, ( జనంసాక్షి)** ఈ నెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, గ్రామాలలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డ్ సభ్యుల అభ్యర్థులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలు నిర్వహించుకోవాలని , ఎన్నికల నియమాలని ఉల్లంఘించినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎన్నికలు శాంతియుత వాతా వరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని పేర్కొన్నారు.గ్రామాల్లో అనవసరంగా చిన్నచిన్న తగాదాలు జరిగినా, వాటిని ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మని, సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఇప్పటికే ఆయా గ్రామాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, డబ్బు, మద్యం, బహుమతులను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తామని తెలిపారు. ప్రచార సమయంలో అనుమతుల మేరకే మైక్ సెట్ లను,వాహనాలను ఉపయోగించాలని, సోషల్ మీడియాలో ఉద్రిక్తత కలిగించే పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు.గ్రామాలలో సమావేశాలు పెట్టాలన్న, పాదయాత్రలు చేయాలన్న ముందస్తుగా అధికారుల అనుమతులు తప్పనిసరి అని అన్నారు.జిల్లాలో 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని అన్నారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేయవలసిన ఖర్చులను ఎక్స్పెండిచర్ అధికారి వివరించారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంగా వాహనాలు కానీ,వ్యక్తులు కానీ ఉండే విధంగా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగరాజు,ఎక్స్పెండిచర్ అధికారి, వివిధ పార్టీల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మిషన్ వాత్సల్య అమలుపై కమిటీ సమావేశం




**హాలియా, డిసెంబర్ 4 జనంసాక్షి:** హాలియా పురపాలక సంఘం కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం అమల్లో భాగంగా గురువారం మున్సిపాలిటీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి నెల మొదటి శుక్రవారం కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. కమిటీల బాధ్యతలను వివరించిన ఆయన, ముఖ్యంగా శిశు విక్రయాలు, బాల్య వివాహాలు, అక్రమ దత్తతలు, బాలలపై లైంగిక వేధింపులు వంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాలల హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఏ సమస్య గమనించినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీసు 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులు కోల్పోయిన 18 ఏళ్ల లోపు బాలలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న తల్లిదండ్రులు ఉన్న బాలలు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా నెలకు రూ. 4,000 ఆర్థిక సహాయం పొందవచ్చని తెలిపారు. పిల్లలేని దంపతులు ఐసిడిఎస్ కార్యాలయం ద్వారా దత్తత కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి, ఎసిడిపిఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి, డిసిపిఓ గణేష్, ఎల్‌సిపిఓ వెంకన్న, డిసిపియు మహేష్, రమణి, టీఎంసీ పద్మ, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## గ్రామానికో గ్రంథాలయం నెలకొల్పాలి

### విపంచి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్

### గ్రంథాలయానికి ముందుకు వస్తే పుస్తకాలు, ఫర్నీచర్ ఉచితం



**చౌటుప్పల్ డిసెంబర్ 4(జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు తమ గ్రామాల్లోని యువత, ప్రజల కోసం ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. కాబోయే సర్పంచ్‌లు ఓటర్లను మద్యం మత్తులో ముంచకుండా విజ్ఞానాన్ని పంచే పుస్తకాలను పంపిణీ చేయాలని, యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. మద్యపాన నియంత్రణ, స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాల కల్పనలో చొరవ, కాలుష్య నియంత్రణకు ప్రణాళికతో కూడిన చర్యలు, ప్రజా సంక్షేమం కోసం గ్రామాల్లో ఉన్న కోతుల బెడదకు తగిన చర్యలు తీసుకుంటామని తమ మేనిఫెస్టోలో రూపొందించాలని ఆయన కోరారు. కాబోయే సర్పంచ్‌లు తమ గ్రామాల్లో గ్రంథాలయం ఏర్పాటుకు ముందుకు వస్తే, విపంచి ఫౌండేషన్ బృందం ద్వారా పుస్తకాలు, ఫర్నీచర్ అందిస్తామని, ఊరికో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే జ్ఞాన తెలంగాణ నిర్మితమై వట్టికోట కల సాకారమవుతుందని, ఆసక్తి గలవారు 9010324446 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మాడుగుల లక్ష్మమ్మ దశదిన కర్మలో నేతల నివాళులు



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 4(జనం సాక్షి):** మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి మాడుగుల లక్ష్మమ్మ దశదిన కర్మ పెద్దగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లింగస్వామి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్, నోముల ఉపేందర్ రెడ్డి, మోతే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పాటించాలి


### తహసిల్దార్ ధరావత్ లాలునాయక్

### బెల్ట్ షాప్ యజమానుల బైండోవర్

### అక్రమ మద్యం విక్రయిస్తే రెండు లక్షల జరిమానా

**పెన్ పహాడ్ డిసెంబర్ 04 (జనంసాక్షి) :** ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ అన్నారు గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని చీదేళ్ల, నాగులపాటి అన్నారం, అన్నారం బ్రిడ్జి గ్రామాలకు చెందిన 10 మంది బెల్ట్ షాప్ యజమానులను స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ ఆధ్వర్యంలో బైండోవర్ చేసి తన వద్ద హాజరు పరచగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మూడు నెలల వరకు బెల్ట్ షాపుల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మద్యం విక్రయించకూడదని అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలతో పాటు రెండు లక్షల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బెల్ట్ షాపులను మూసివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ రవీందర్ రెడ్డి, బెల్ట్ షాప్ యాజమానులు, తదితరులు పాల్గొన్నారు...





## ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం చేసి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కర్నాటి రవి రేణుక దంపతులు, పోతుగంటి మల్లికార్జున్ సునీత దంపతులు, అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### బీజేపీ సర్పంచ్ అభ్యర్థి కైరం కొండ స్వప్న అశోక్

**చౌటుప్పల్, డిసెంబర్ 4 (జనంసాక్షి)** కేంద్ర నిధులతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని కొయ్యలగూడెం బీజేపీ సర్పంచ్ అభ్యర్థి కైరం కొండ స్వప్న అశోక్ అన్నారు. గత ఏడేళ్లుగా సర్పంచ్ ఎన్నికలు లేకపోవడంతో అభివృద్ధికి నోచుకోక, అనేక సమస్యలు పేరుకుపోయిన కోయ్యలగూడెం గ్రామాన్ని ప్రజల ఆశీర్వాదంతో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గురువారం ఆమె గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భారీ సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరి నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులు సైతం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామం చుట్టూ ఉన్న కాలుష్య పరిశ్రమల కారణంగా భూమి, గాలి, నీరు పూర్తిగా కలుషితమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పంటలు పండక రైతులు పట్టణాలకు వలస పోతున్నారని, గ్రామ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. గత ఏడేళ్లుగా సర్పంచ్ ఎన్నికలు లేకపోవడంతో సమస్యలు ఎక్కడివక్కడే పేరుకుపోయాయని, పాలకులు కేవలం ఓట్లను దండుకుంటున్నారే తప్ప గ్రామ సమస్యలను తీర్చలేకపోయారని విమర్శించారు. గ్రామ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకుడిని ప్రజలు కోరుకుంటున్నారని, తనకు అవకాశం ఇస్తే...గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, కాలుష్య పరిశ్రమల వల్ల గ్రామానికి హాని కలగకుండా అట్టి పరిశ్రమలపై చట్టబద్ధమైన తగిన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని, రోడ్లు, పీఎం కిసాన్, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులన్నీ ఆ నిధులతోనే నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.







## ఘనంగా వాగ్దేవి హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**హుజూర్ నగర్, డిసెంబర్ 4 (జనంసాక్షి):**
పట్టణంలోని వాగ్దేవి హై స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని పాఠశాల కరెస్పాండెంట్ జాల.జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ గంగాధర్ లు అన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రమ శిక్షణతో వారు పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, రాష్ట్ర మంత్రులుగా, కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ప్రిన్సిపాల్ గా తమ తమ పాత్రలను పోషించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు నాగలక్ష్మీ, మౌనిక, రుక్షణ, సుష్మా, కళ్యాణి, మనీషా, ఉమ,సునీత, మనోజ్ఞ, జ్యోతి, విజయశ్రీ, గృహ, ఉపేంద్ర, రమ్య, సునీత, ఇంద్రజ, పుష్ప, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రానికి కుర్చీల పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అంగన్వాడీ కేంద్రానికి గురువారం సాయంత్రం కుర్చీలను పంపిణీ చేశారు, గతంలో ఇచ్చిన హామీ మేరకు నేడు కుర్చీలను పంపిణీ చేసినట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు, డిస్కాన్ సందర్భంగా జిల్లా ఇన్చార్జి లకు సహకరించిన వారికి జ్ఞాపకలను అందజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి లు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీలత, కందిబండ వాసంతి, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి గరిణే వాసు, లయన్స్ క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వర రావు , జిలకర రామస్వామి, కే సూరిబాబు, ఉప్పలలక్ష్మారెడ్డి, మూలగుండ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక శాఖ అధికారులను నియమించండి లకావత్ బాలాజీ నాయక్

**మేళ్లచెరువు, డిసెంబర్ 4 (జనంసాక్షి):**
భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్ ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. జిల్లాలోని కార్మిక సంక్షేమ కార్యాలయాల్లో రెగ్యులర్ అధికారులు లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు 60 ఏళ్ల దాటిన తర్వాత నెలకు ?9,000 పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డులో కొత్త నమోదు, రెన్యువల్ తక్షణం ప్రభుత్వమే స్పెషల్ డ్రైవ్నిర్వహించాలని సూచించారు. ఇదే కార్యక్రమంలో మేళ్లచెరువు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఉపతల గోపిరాజు ఉపాధ్యక్షులుగా ఎంపంగు నాగేశ్వరరావు ఓర్సు గోపి ప్రధాన కార్యదర్శిగా ఉప్పతల్ల చిన్నప్ప సహాయ కార్యదర్శులుగా ఎంపంగు పెద్ద సాంబయ్య వేముల రాములు, కోశాధికారిగా ఎం నరసింహ సోషల్ మీడియా కన్వీనర్ గా ఓర్సు నరేష్ లను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోతు పార్వతి మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ శ్రీను మండల ఉపాధ్యక్షులు షేక్ హసన్ సాహెబ్, మండల నాయకులు నాగేశ్వరరావు, రవి నాగు, సైదులు, రాముడు, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి సిపిఐ పార్టీ మద్దతు

**రామన్నపేట, డిసెంబర్ 4 (జనంసాక్షి):**



రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గరిక సత్యనారాయణ గెలుపుకు సిపిఐ పార్టీ మద్దతిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఊటూరు నరసింహ తెలిపారు. గురువారం కాంగ్రెస్,సిపిఐ పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చర్చల అనంతరం సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి గరిక సత్యనారాయణ గెలుపుకు మద్దతిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, ఎండి నాజర్, బొడ్డు సురేందర్ రావు, గోదాసు శ్రీమన్నారాయణ, ఎండి అక్రమ్, కోట సుధాకర్, రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య మరియు ఇరు పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో 2వ రోజు 61 మంది సర్పంచ్ అభ్యర్థులు,123 వార్డులకు నామినేషన్

**టేకులపల్లి, డిసెంబర్ 3(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలో 36 గ్రామపంచాయతీలకు నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభం కాగా, మొదటి రోజున 24 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా ఎనిమిది మంది అభ్యర్థులు వార్డులకు నామినేషన్ల వేశారు. రెండవ రోజు 61 మంది సర్పంచ్ అభ్యర్థులకు, 123 మంది వార్డులకు నామినేషన్ లు దాఖలైనట్లు ఎంపీడీవో మల్లేశ్వరి తెలిపారు.

## అవ్వా యువకున్ని ఓటేసి గెలిపించు

### ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్

**రామన్నపేట, డిసెంబర్ 4 (జనంసాక్షి):**



అవ్వా నేను యువకుడ్ని సర్పంచ్ గా మన గ్రామంలో పోటీ చేస్తున్న నీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించు అని మండలంలోని ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్ ప్రచారంలో భాగంగా ఓ వృద్ధురాలిని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బుధవారం 8,9,10 వార్డులలో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. మంచినీటి సమస్య, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడతానని అన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కెల్లా ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి నాకు ఓటేయాలని కోరారు.

## సర్నేనిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తా

### బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య

**రామన్నపేట, డిసెంబర్ 4(జనంసాక్షి):**



సర్నేనిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు. జిపి పరిధిలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు.

## విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతో " స్కిల్ దర్బార్"

### ○శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కొనతం. సీతారాం రెడ్డి. ఎంబిఏ

**నేరేడుచర్ల ,డిసెంబర్ 04(జనంసాక్షి):**
మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్రీయ విజ్ఞానంతో పాటు సాంకేతిక విజ్ఞానం కూడా అందిపుచ్చుకోవడం ద్వారా విద్యార్థిని విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అని స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కొనతం. సీతారాం రెడ్డి అన్నారు. ఉలిప్స్ అనే అంతర్జాతీయ సంస్థ సహకారంతో విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో పైతాన్ , కోడింగ్ , డేటా ఎనాలసిస్ , మిషన్ లెర్నింగ్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి కార్యక్రమాలను ప్రారంభించి రెండు వసంతాలు పూర్తయిన సందర్భంగా , విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతో గురువారం నాడు" స్కిల్ దర్బార్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి సాధించాలంటే తరగతి విజ్ఞానంతో పాటు సాంకేతిక విజ్ఞానం కూడా తప్పనిసరి అయినదని , విద్యార్థులు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ ,ఎంటెక్ లాంటి కోర్సులు పూర్తిచేసిన సాంకేతిక జ్ఞానాన్ని సంపాదించకపోవడం వల్ల నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. ఇలాంటి సమస్య ప్రస్తుత విద్యార్థులకు రాకూడదనే ఉద్దేశంతో పాఠశాల స్థాయి నుంచి వారిని సన్నద్ధం చేస్తున్నామని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,యువత,గృహిణులు ,నిరుద్యోగులు ప్రతి ఒక్కరికి నేటి మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాల అభివృద్ధి తప్పనిసరి అయిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉలిప్స్ కంపెనీ బిజినెస్ మేనేజర్ యుగేందర్ ,ఉలిప్స్ రీజినల్ డైరెక్టర్ సుప్రియ, ప్రోగ్రాం సక్సెస్ మేనేజర్ మధులత, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి , వార్డు సభ్యుల నామినేషన్ దాఖలు

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం ,దొండపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చెన్నకేశి వెంకయ్య మరియు వార్డు సభ్యుల నామినేషన్ దాఖలు సందర్భంగా పాల్గొన్న చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు కొండా వీరారెడ్డి,గోపిరెడ్డి పుల్లారెడ్డి,వంట కోటిరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తీక్, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కొండా శ్రీనివాసరెడ్డి,అన్నపురెడ్డి గోవిందరెడ్డి, రేపూరి రాంబాబు,కోదాద మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగ వేణు,దొంగల నాగేశ్వరరావు మరియు పార్టీ కార్యకర్తలు,మహిళా సోదరీమణులు,యూత్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

○ యేసు చూపిన ప్రేమ ప్రపంచానికి ఆదర్శం: మోజెస్ ములక



**బూర్గంపహాడ్ డిసెంబర్ 04 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హైదరాబాదుకు చెందిన షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాక సీయోను మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వహించారు. షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్, భద్రాచలం, అశ్వాపురం, కరకగూడెం, పినపాక, ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు, అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం, కూనవరం, రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలు, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాలకు చెందన 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ. 3.82 లక్షల విలువ గలిగిన నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్ధన కూడికల్లో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు. యేసు పంచిన ప్రేమ ప్రపంచానికి ఆదర్శమని ఆయనన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్ధనలను చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్ధన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ బృందం రజని మోజస్ అమ్మ, పాస్టర్ సైమన్, బ్రదర్ మోతుకూరి చరణ్, బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక. బ్రదర్ ఇమ్మానుయేల్, ఆయా మండలాల కో- ఆర్డినేటర్లు డి. పెద్దారావు, యాకోబు, టి.ఎ మ్. కుమార్, పాల్, జయ ప్రకాష్, జోనతాన్, స్టెఫెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రానికి కుర్చీల పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అంగన్వాడీ కేంద్రానికి గురువారం సాయంత్రం కుర్చీలను పంపిణీ చేశారు, గతంలో ఇచ్చిన హామీ మేరకు నేడు కుర్చీలను పంపిణీ చేసినట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు, డిస్కాన్ సందర్భంగా జిల్లా ఇన్చార్జి లకు సహకరించిన వారికి జ్ఞాపకలను అందజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి లు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీలత, కందిబండ వాసంతి, వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి గరిణే వాసు, లయన్స్ క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పులు నాగేశ్వరరావు , జిలకర రామస్వామి, కే సూరిబాబు, ఉప్పలలక్ష్మారెడ్డి, మూలగుండ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ వరి సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**కల్లూరు డిసెంబర్ 04 (జనంసాక్షి):** కల్లూరు మండలంలో రబీ సీజన్లో వరి సాగు చేపట్టిన రైతులకు యాజమాన్య పద్ధతులపై కల్లూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోఫార్మర్ ట్రైనింగ్ సెంటర్ డిడిఏ. బి. సరిత గురువారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. మండలంలో రైతులు రబీ సీజన్ వరి సాగుకు సంబంధించి. ముందస్తుగా నార్లు పోసి చేతికింది రావడంతో ముమ్మరంగా నాట్లు ప్రారంభించారు. మరి కొంతమంది రైతులు నార్లు పోసి పంటపొలాలను దుక్కులు దమ్ములు చేసి సిద్ధం చేసుకుంటున్నారు. మండల పరిధిలోని గోపాల దేవ బోయినపల్లి గ్రామంలో రైతులు నాట్లు వేస్తున్న పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. యాసంగి వరి నాట్లు దగ్గర దగ్గరగా వేసుకోవాలి. 1 చ.మీ కు 44 కుదుళ్ళు ఉండేలా చూసుకోవాలి అని వివరించారు.. ప్రతి 2 మీటర్లకు 20 సెంటీమీటర్లు కాలి బాటలు తీసుకోవాలి అని సూచించారు. కాలి బాటలు తీసుకోవడం వలన గాలి వెలుతురు మంచిగా పంటలకు అందుతుందని దీంతో పాటు వరి పైరుకు పెస్టిసైడ్స్ స్ప్రే చేయటం, పొలంలో ఎరువులు చల్లటం సులువుగా ఉంటుంది అన్నారు.. అదేవిదంగా నాట్లు వేసిన 3 రోజుల వ్యవదిలో బుటాక్లోర్ అర లీటర్ ఎకరాకి ఇసుకతో కలిపి చల్లుకోవాలి అని సూచించారు.. వరి నారు కొసలు తుంచి నాటు వేయడం వలన పురుగుల ఉధృతి తగ్గుతుంది. అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎఫ్ టి సి డి డి ఎ సరిత అగ్రికల్చర్ అధికారులు భాస్కర్ రావు , శరత్ బాబు గారు, అరుణ కుమారి ,అరుణ జ్యోతి కల్లూరు వ్యవసాయ మండల అధికారి మాతా బత్తుల రూప వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక గోపాల దేవ బోయినపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చింతగూడెం నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



**పెనుబల్లి,డిసెంబర్4(జనంసాక్షి) :** కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ గురువారం పెనుబల్లి మండలం చింతగూడెం నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నామినేషన్ ప్రక్రియను సక్రమంగా జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు, కార్యక్రమంలో పెనుబల్లి తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో అన్నపూర్ణ తదితరుల అధికారులు ఉన్నారు.

# భారీ ర్యాలీ తో ఇండిపెండెంట్ అభ్యర్థిగా వెంకటాపురం అచ్చాలు



**గుర్రంపోడు: డిసెంబర్ 04 (జనంసాక్షి)** గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గురువారం వెంకటాపురం అచ్చాలు భారీ ర్యాలీ నిర్వహించి కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనను గెలిపిస్తే పాల్వాయి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు కష్టనష్టాలలో తోడుగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు అభ్యర్థులు సల్వాది వినోద్, గిరి జ్యోతి, గోవుశేఖర్,బొడ్డుపల్లి రాంబాబు,వెంకటాపురం లక్ష్మి, గిరి పద్మ, కుంటి గొర్ల లింగయ్య,మారెపాక కళ్యాణి,పాలోజు రమాదేవి, వడ్డేపల్లి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# గొల్లపల్లిలో కాంగ్రెస్, రెబల్ అభ్యర్థులు పోటాపోటీ నామినేషన్ దాఖలు





**టేకులపల్లి, డిసెంబర్ 4(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో సర్పంచ్ స్థానాలకు రెబల్స్ బెడద ఎక్కువైంది. పంచాయతీ పరిధిలో ముఖ్యమైన సీనియర్ నాయకులను, కార్యకర్తలను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలతో సర్పంచ్ అభ్యర్థులను నిర్ణయిస్తున్నారని, కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా అభ్యర్థులు నిర్ణయించడం పట్ల పలు గ్రామపంచాయతీలలో రెబల్స్గా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం రెండో రోజు నామినేషన్ల స్వీకరణ పర్వంలో గొల్లపల్లి నుండి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గుగులోతు రజితను నామినేషన్ వేయించారు. కాంగ్రెస్ రెబల్గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బానోతు సాములు నాయక్ తన సతీమణి బానోతు కళావతి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రెబల్గా సర్పంచ్ అభ్యర్థితోపాటు 8 వార్డులకు కూడా అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఆ గ్రామపంచాయ తీలోని సీనియర్ నాయకులు, మాజీ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు నల్ల మాస్ రాజన్న మద్దతు తెలపడం విశేషం. సాములు నాయక్ ఆది నుండి కాంగ్రెస్ నాయకుడు కాగా ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఫాలోయర్ గా పనిచేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సోదరుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సంప్రదింపులు జరపకుండా ఏకపక్ష నిర్ణయాలతో అభ్యర్థులను సూచించడంతో పలు గ్రామపంచాయతీలలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్క్రూటీ నీ సమయానికి రెబల్స్ ని బుజ్జగించడం సాధ్యపడుతుందా, లేదా ఇలానే కొనసాగితే మండలంలో ఎక్కువ స్థానాలు గెలుచుకునే కాంగ్రెస్కు ఎదురీత తప్పక పోవచ్చునని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## దశదినకర్మకు హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**తిరుమలాయపాలెం, ( జనం సాక్షి):**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన ఉన్నం నరేష్ సోదరడు ఉన్నం కృష్ణానర్జున దశ దిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. సందర్భంగా వారి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు పూసులూరి నరేందర్, పోటు రంగారావు, అప్పారావు, షేక్.కరీం, సయ్యద్ మదర్, .షేక్.నజీర్ తదితరులు హాజరై నివాళులర్పించారు.



## వసతి గృహ సంక్షేమ అధికారి అంతోటి శ్రీధర్ మృతి

**ఖమ్మం, (జనంసాక్షి ) :**



జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ లో పనిచేస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారి అంతోటి శ్రీధర్ గురువారం తెల్లవారు జామున అకాల మరణం చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఖమ్మంలోని సరిత క్లినిక్ సెంటర్లో ఉన్న ఆయన స్వగృహంలో మృతదేహాన్ని ఉంచగా తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, కోశాధికారి కంభంపాటి తిరుపతిరావు, యూనియన్ బాధ్యులు సోమిరెడ్డి వెంకటరెడ్డి, హనుమంతరావు, ఇన్చార్జి ఏ ఎస్ సి డి ఓ లు అబ్దుల్ రవూఫ్, మెట్టు వీరయ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు మల్లారెడ్డి, కోమలి, విద్యార్థి సంఘాల నాయకులు ప్రవీణ్, రామకృష్ణ, మస్తాన్, ఆజాద్, వెంకటేష్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని దహన సంస్కారాల నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్సీడీవో శ్రీలత ఆదేశాల మేరకు సూపరిటెండెంట్ కొప్పుల హనుమంతరావు రూ. 30 వేలు మృతుని భార్య రమకు అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## ఘనంగా ఘంటసాల 104వ జయంతి వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
అమర గాయకుడు,పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 104వ జయంతిని పురస్కరించుకొని, శ్రీ భానుపురి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో పట్టణములోని కార్యాలయంలో ఘంటసాల సినీ గీతాల స్వర విభావరిని నిర్వహించారు.కళావేదిక అధ్యక్షుడు గుండా రమేష్, అతిథులు, గాయకులతో కలిసి ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిచారు.అతిథులుగా హాజరైన దేవాలయ, ధార్మిక సంస్థల నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు సినీ కళామతల్లి దీవెనలతో ఘంటసాల పదివేలకు పైగా గీతాలు ఆలపించి సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానం పొందడమే గాక, పలు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించి, ఆ చంద్ర తారార్కంగా కీర్తి పొందారని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఘంటసాల గీతాలను యువ గాయకులు హరికృష్ణ, గుండా రమేష్ ఆలపించి శ్రోతలను అలరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ సత్తిరెడ్డి, పర్వతం సంధ్యారాణి, కవిత, స్వాతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మధిర మండలంలో సర్పంచ్ పదవులకు 65 మంది అభ్యర్థులు పోటీ

**మధిర, డిసెంబర్ 04 (జనంసాక్షి)**
మధిర మండలంలోని 25 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకి 65 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు ఉపసంహరణ బుధవారం రాత్రి పూర్తయింది. వివిధ గ్రామపంచాయతీలో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారం 2, రొంపిమళ్ళ 2, జాలిముడి 2, .రామచంద్రపురం 2 సిరిపురం 3 వెంకటాపురం 2 మునగాల 2 వంగవీడు 2 ఆత్కూర్ 4 నక్కల గరుబు 2 ఖాజీపురం 2 మాటూరు 3 మాటూరు పేట 2 నిదానపురం 2 నాగవరప్పాడు 5 ఖమ్మంపాడు 2 చిలుకూరు 2 తొండల గోపవరం 2 దెందుకూరు 5 రాయపట్నం 4 అల్లినగరం 2 బయ్యారం, 4 మహాదేవపురం 2,ఇల్లూరు 3 దేశినేనిపాలెం 2 చొప్పున గ్రామపంచాయతీ సర్పంచులకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. మధిర మండలంలోని దెందుకూరు, నాగవరప్పాడు పంచాయతీకి అత్యధికంగా ఐదుగురు అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీలో ఉన్నారు. ఆ తర్వాత ఆత్కూరు, రాయపట్నం, బయ్యారం గ్రామపంచాయతీకి నలుగురు చొప్పున బరిలో ఉన్నారు. సిరిపురం, ఇల్లూరు, మాటూరు గ్రామపంచాయతీకి ముగ్గురు చొప్పున అభ్యర్థులు బరిలో ఉండగా 17 పంచాయితీల్లో ముఖాముఖి పోటీ కొనసాగుతుంది. మధిర మండలం సిద్ధినేనిగూడెం, సైదేల్లిపురం పంచాయతీ సర్పంచులు ఏకగ్రీవం అయ్యాయి.



మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ ఇండిపెండెంట్? అభ్యర్ధిగా కోట్ల జగదీష్ పటేల్ గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామంలోని ప్రజలు, యువత, బిసి సంఘాలు విజ్ఞతతో అలోచించి నా విజయానికి సహకరించాలని కోరారు.
జనంసాక్షి, కొండమల్లేపల్లి.

## ఘనంగా మల్లు నందినమ్మ పుట్టినరోజు వేడుకలు

**మధిర, డిసెంబర్ 04 (జనంసాక్షి):**
స్థానిక అంబేద్కర్ సెంటర్లో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ మొండితోక నాగరాణి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కేక్ కటింగ్ అనంతరం మాట్లాడుతూ పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లు నందిని జన్మదినం సందర్భంగా ఆమె చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించి స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే మధిర పట్టణంలోని పలు ఆశ్రమాలలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ బాబు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మిర్యాల రమణ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, చెరుకూరి నాగార్జున,12 వార్డు అధ్యక్షుడు గద్దల విజయ్,11వా వార్డు డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబు, కాంగ్రెస్





నాయకులు రెడిపంగి యేసు, మహిళా నాయకురాలు పల్లె పోగు కల్పనమహిళామ్మ మరియు ఎస్సీ కాలనీ నాయకులు కటుకురి రఘు,కొమ్ము మస్తాన్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు నందినమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్లాది వాసు సవిత ఆధ్వర్యంలో ఘనంగా మల్లు నందిని జన్మదిన వేడుకలు

**మధిర, డిసెంబర్ 04 (జనంసాక్షి):**
సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన వేడుకలు ఈరోజు స్థానిక బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా మల్లు నందిని చేత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై మల్లు నందిని చేత జన్మదిన వేడుకల తొలి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా పార్టీ మండల నాయకులు చెరుకూరి నాగార్జున పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు గుడెల్లి నాగరాజు ఉష ఐలూరి సత్యనారాయణ రెడ్డి కటికల సీతారాంరెడ్డి మోదుగు బాబు బానోతు రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

